# పెద్దకందుకూరు, అయ్యవారిపల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం





**అర్ధవీడు, పెన్ పవర్, డిశంబర్ 17**

మండలంలోని పెద్దకందుకూరు, అయ్యవారిపల్లి (కొత్తూరు) గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఇందులో భాగంగా మండల వ్యవసాయ అధికారి షేక్. మహమ్మద్ మాట్లాడుతూ ఎన్ పిఎస్ ఎస్ మొబైల్ యాప్ ద్వార రైతులు తమ పంటలకు ఆశించిన చీడపీడలు మరియు సూక్ష్మ లోపాల నివారణ చర్యల గురించి తెలుసుకోవచ్చు అని తెలిపారు, ఎన్ పి ఎస్ ఎస్ యాప్ ద్వార పంటను చీడపీడలు ఆశించిన భాగాన్ని మొబైల్ ఫోన్ ద్వారా ఫొటో తీసి పంపినట్లయితే వెంటనే సంబంధిత చీడపీడలు గురించి నివారణ చర్యలు ఫోన్ ద్వారా తెలుసుకోవచ్చు , ఈ విధంగా రైతు సోదరులంతా ఈ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవలసిందిగా అవగాహన కల్పించి తెలియచేశారు. ఉద్యానాధికారి శ్వేత మాట్లాడుతూ బత్తాయి లో ఆకు తొలుచు పురుగు నివారణ గురించి తెలియచేశారు. అలాగే రబీ సీజన్లో సాగుచేసిన పంటలన్నింటికీ పంట నమోదు చేయించుకోవాలని తెలిపారు. వివిధ పథకాల గురించి తెలిపారు. ఈ కార్యక్రమములో ఎఈఓ శివ, వీఎఎ రాజశేఖర్ రైతులు పాల్గొన్నారు.

# నేడే జవహర్ నవోదయ ప్రవేశ పరీక్ష

**జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో**

**ఏర్పాట్లు పూర్తి కేంద్రం ఛీఫ్. శ్రీనివాసరెడ్డి**



**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 17**

గిద్దలూరు పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జవహర్ నవోదయ విద్యాలయం 2025-26 విద్యా సంవత్సరానికి సంబంధించి 6.వ తరగతి ప్రవేశ పరీక్షను శనివారం నిర్వహిస్తున్నట్లు పరీక్షా కేంద్రం ఛీఫ్ టి.శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షను సమర్ధవంతంగా నిర్వహించడానికి ఇన్విజిలేటర్లకు పరీక్షకు సంబంధించిన సలహాలు, సూచనలను ఇచ్చారు. పరీక్ష నిర్వహణకు సంబంధించిన అన్ని పనులు పూర్తి చేశామన్నారు. ఈ పరీక్షా కేంద్రంలో 240 మంది విద్యార్థులు పరీక్ష రాయనున్నట్లు సెంటర్ లెవెల్ అబ్జర్వ్ ర్ డాక్టర్ మొర్రి. పిచ్చయ్య తెలిపారు. పరీక్షకు హాజరౌతున్న విద్యార్థులు తమ హాల్ టికెట్స్ తో పాటు ఆధార్ కార్డ్ జిరాక్స్ కాపీని తీసుకోని పరీక్ష కేంద్రానికి 10.30 గంటలకు చేరుకోవాలని తెలిపారు. విద్యార్థులు ఓ.ఎం.ఆర్ ను బ్లూ లేదా బ్లాక్ పెన్ తో బబుల్స్ చేయవలసి ఉంటుందన్నారు.

# జీరో టు హీరో...

# శభాష్ "ఇస్రో"..

**ఇస్రో కిరీటములో మరో కలికితురాయి.**

**జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు స్వరూప రెడ్డి.**

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 17**



డాకింగ్ ప్రక్రియ విజయవంతం కావడం పట్ల, ఇందుకు శ్రమించిన సాంకేతిక బృందానికి సెల్యూట్. ఇప్పటివరకు చైనా, రష్యా, అమెరికా మాత్రమే ఉపగ్రహాలను అనుసంధానం చేస్తున్నాయని. తాజా ప్రయోగంతో ఈ తరహా సాంకేతిక లో భారత్ వాటి సరసన చేరిందని జనవిజ్ఞానవేధిక రాష్ట్రనాయకులు పి స్వరూప రెడ్డి పేర్కొన్నారు. అంతరిక్ష ప్రయోగంలో భారత్ కు సాధ్యము కానిది లేదన్నట్టుగా మారిపోతుందని. ఎవ్వరూ చేయని విధంగా చంద్రుడి దక్షిణ ధ్రువం పై విక్రం లాండర్ ను దింపి చరిత్ర సృష్టించిన ఇస్రో నేడు స్పాడెక్స్ ను విజయవంతంగా అనుసంధానించారన్నారు.చంద్రుడిపై వ్యోమగామిని దించడం, జాబిల్లి నుండి మట్టిని తీసుకొని రావడము, సొంత అంతరిక్ష కేంద్రము నిర్మించాలన్న భారత్ కల సాకారం కావాలంటే వ్యోమ నౌకల డాకింగ్, అన్ డాకింగ్ ఎంతో ఉపయోగపడుతుందని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారన్నారు. అపజయానికి కృంగిపోకుండా, విజయానికి పొంగిపోకుండా ఆకాశమే హద్దుగా.. ఇస్రో విజయ యాత్ర సాగాలని ఆశిద్దాంమని పేర్కొన్నారు.

# అదనపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేసి

# లో వోల్టేజి సమస్యను పరిష్కరిస్తాం

**మార్కాపురం విద్యుత్ శాఖ ఈ ఈ పి వి నాగేశ్వరరావు.**

**అదనపు ట్రాన్స్ఫర్మర్లు ఏర్పాటుకు కృషి.**

**అనుకూలమైన స్థలాలు లభించకపోవడం వలన ట్రాన్స్ఫర్మర్ల ఏర్పాటులో జాప్యం.**

**తుప్పు పట్టి ప్రమాదకరంగా ఉన్న ఐరన్ విద్యుత్ స్తంభాల తొలగింపు.**

**వినియోగదారులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి.**



**కొమరోలు పెన్ పవర్ జనవరి 17**

కొమరోలు పట్టణంలో అదనపు ట్రాన్స్ఫర్మర్లను ఏర్పాటు చేసి లో ఓల్టేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నట్లుగా మార్కాపురం విద్యుత్ శాఖ ఆపరేషన్ ఈఈ పివి నాగేశ్వరరావు తెలిపారు. శుక్రవారం కొమరోలు మండలంలో పలు గ్రామాలలో విద్యుత్ శాఖ అధికారులు సిబ్బంది ఆకస్మిక దాడులు నిర్వహించి విద్యుత్ చౌర్యానికి పాల్పడుతున్న వినియోగదారులను గుర్తించి వారికి అపరాధ రుసుము విధించారు .ఆ సందర్భంగా కొమరోలు లోని విద్యుత్ శాఖ కార్యాలయ ఆవరణలో పాత్రికేయుల సమావేశం నిర్వహించారు .ఆ సందర్భంగా పాత్రికేయులు కొమరోలు పట్టణంలో వినియోగదారులు ఎదుర్కొంటున్న లో వోల్టేజ్ సమస్యను ,అదనపు ట్రాన్స్ఫర్మర్ల ఏర్పాటుకు గతంలో అధికారులు ఇచ్చిన హామీలను, పట్టణములో తుప్పు పట్టి ప్రమాదకరంగా ఉన్న ఐరన్ విద్యుత్ స్తంభాల గురించి ఆయనకు వివరించారు. అందుకు స్పందించిన నాగేశ్వరావు మాట్లాడుతూ కొమరోలు పట్టణంలో అదనపు ట్రాన్స్ఫర్మర్లు ఏర్పాటు చేయుటకు నాలుగు ట్రాన్స్ఫర్మర్ మంజూరు చేశామని, వాటిలో రెండు ఏర్పాటు చేశారన్నారు .అయితే అదనపు ట్రాన్స్ఫర్మర్లు ఏర్పాటుకు సరైన ప్రభుత్వ స్థలాలు లభించకపోవడంతో ట్రాన్స్ఫర్మర్ల ఏర్పాటులో జాప్యం జరుగుతున్నదని తెలిపారు. కొమరోలు పట్టణంలో గ్రామపంచాయతీ అధికారుల సహకారంతో స్థలాలను అన్వేషించి అదనకు ట్రాన్స్ఫర్మర్లను ఏర్పాటు చేస్తామన్నారు. రాబోవు వేసవిలో వినియోగదారులకు లో వోల్టేజీ సమస్య లేకుండా చేసేందుకు కృషి చేస్తామన్నారు .పట్టణంలో తుప్పు పట్టి ప్రమాదకరంగా మారిన ఐరన్ విద్యుత్ స్తంభాలను తక్షణమే తొలగించి ,వాటి స్థానంలో తొమ్మిది అడుగుల ఎత్తుతో ఉన్న సిమెంట్ స్తంభాలను ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ వినియోగదారులకు మెరుగైన విద్యుత్ సరఫరా చేసి వారికి సౌకర్యాలు కల్పించేందుకు విద్యుత్ శాఖ కృషి చేస్తున్నదని అంటూ ,వినియోగదారులు కూడా సక్రమ పద్ధతిలో విద్యుత్ వినియోగించుకుంటూ సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించాలని ఆయన కోరారు .ఇక ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం ద్వారా సోలార్ మీటర్ల కొరకు దరఖాస్తులు చేసుకోవాలని ఆయన కోరారు. మూడు కిలోవాట్ల వరకు సోలార్ ద్వారా విద్యుత్ సౌకర్యం పొందే వినియోగదారులకు మూడు కేటగిరీల ద్వారా 78 వేల రూపాయల మేర సబ్సిడీ లభిస్తుందన్నారు .ఎస్సీ, ఎస్టీలకు నూరు శాతం సబ్సిడీ లభిస్తుంద ఆయన తెలిపారు . వర్షాకాలం చలికాలంలోనైనా సోలార్ ప్లేట్లు సూర్యరశ్మిని గ్రహించి, రీఛార్జ్ అవుతాయని అందువల్ల వినియోగదారులు ఎలాంటి ఆందోళన చెందవద్దని ఆయన తెలిపారు. మండలంలో స్మార్ట్ మీటర్లు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని ,ఇప్పటివరకు కమర్షియల్ నీటి సరఫరా మీటర్ల స్థానంలో 460 స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేశామని నాగేశ్వరావు తెలిపారు. కొమరోలు మండలంలో కేటగిరి 1 (డొమెస్టిక్) కింద 11,196 కనెక్షన్లు, కేటగిరి 2( కమర్షియల్) కనెక్షన్లు 879 , ప్రభుత్వ సర్వీసులు 581,వ్యవసాయ కనెక్షన్లు 3277,పరిశ్రమల కనెక్షన్లు 18,మొత్తం కొమరోలు మండలంలో 15 953 కనెక్షన్లు ఉన్నాయని కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ శ్రీనివాసులు తెలిపారు. వాటిపై నెలకు 79.50 లక్షల రూపాయల మేర విద్యుత్ బిల్లుల డిమాండ్ ఉన్నదని అయితే వాటిలో ప్రభుత్వ కనెక్షన్లు తప్ప మిగిలిన అన్ని రకాల కనెక్షన్ నుంచి సకాలంలో బిల్లులు అందుతున్నాయని , ఈ నెలకు కేవలం లక్ష రూపాయల బకాయి మాత్రమే మిగిలిందని దానిని కూడా త్వరలో కలెక్షన్ చేసేందుకు కృషి చేస్తున్నట్లుగా ఆయన తెలిపారు .ఆ కార్యక్రమంలో ఒంగోలు డిపిటి ఈ ఈ హైమావతి , డి ఈ ఈ శేషగిరిరావు, ఏడీఈలు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు, కొమరోలు విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసులు, స్థానిక విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులు పరిశీలించిన కమిషనర్




**క్రైమ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 17**

ఒంగోలు నగరపాలక సంస్థ కమిషనర్ డాక్టర్ కోడూరు వెంకటేశ్వరరావు శానిటరీ పర్యవేక్షణలో భాగంగా ఐదో డివిజన్లో పర్యటించారు. కొత్తపట్నం బస్టాండ్ లో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించి పారిశుద్ధ్య విభాగ అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం కర్నూల్ రోడ్ లోని ఆర్టీసీ బస్టాండ్ ప్రాంతంలో జరుగుతున్న రోడ్ ఎక్స్టెన్షన్ పనులను పరిశీలించారు. కమిషనర్ మాట్లాడుతూ ఒంగోలు నగరపాలక సంస్థలో పారిశుధ్యం మెరుగుపరుచుట, ఆక్రమణలు తొలగించుట, నగరం సుందరరకరణే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందన్నారు. అనంతరం కొత్త కూరగాయల మార్కెట్లో గల అన్న క్యాంటీన్ పరిశీలించి అక్కడ నాణ్యతా ప్రమాణాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏసిపి సుధాకర్ రావు, డి ఈ ఐశయ్య, టి పిఓ బాబురావు, టిపిఎస్ శివప్రసాద్, నారాయణ, శానిటరీ ఇన్స్పెక్టర్ బాబ్జి, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు ఎమ్మెల్యే ఏలూరి ఆధ్వర్యంలో మెగా జాబ్ ఫెయిర్

**స్టాఫ్ రిపోర్టర్ ఒంగోలు, పెన్ పవర్ జనవరి 17**

నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ఎమ్మెల్యే ఏలూరి సారధ్యంలో గ్రీన్ స్పార్క్ ఫౌండేషన్ హెచ్ ఆర్ కో కంపెనీ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఉదయం 8.30 గంటలకు ఏలూరి క్యాంప్ కార్యాలయంలో టెక్ మహీంద్రా కంపెనీ జాబ్ ఫెయిర్ నిర్వహించడం జరుగుతుందని ఏలూరి క్యాంప్ కార్యాలయం సిబ్బంది ఒక ప్రకటన లో తెలిపారు. డిగ్రీ, ఇంజనీరింగ్ నిరుద్యోగ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# క్రీడలు ఆరోగ్యానికి చక్కటి సాధనాలు

**పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు**





**పొదిలి, పెన్ పవర్ జనవరి 17**

క్రీడలు ఆరోగ్యానికి చక్కటి సాధనాలుగా ఉపయోగపడతాయని పొదిలి పోలీసు సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వర్లు చెప్పారు శుక్రవారం నాడు పట్టణంలో ని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 28వ రాష్ట్రస్థాయి జూనియర్ సెపక్ తక్రా ఏర్పాటు చేసిన పోటీలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో సి ఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ క్రీడలు దేహదారు డ్యానికి, మానసిక ఉల్లాసానికి ఎంతగానో తోడ్పడతాయి అన్నారు అంతేగాక క్రీడల్లో పాల్గొనడం ద్వారా ఓర్పు, సహనం లాంటి మంచి లక్షణాలు కూడా అలవాడతాయని సీఐ వెంకటేశ్వర్లు చెప్పారు ఇటువంటి క్రీడా పోటీలను ఏర్పాటు చేసిన నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు ఈ కార్యక్రమంలో పొదిలి పోలీసు సబ్ ఇన్స్పెక్టర్ వివేమన, టి ఎన్ ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి వరికుంట్ల అనిల్ కుమార్, రాష్ట్ర టిడిపి కార్యదర్శి గునుపూడి భాస్కర్, మాజీ ఉపసర్పంచ్ షేక్ జిలాని భాష తదితరులు పాల్గొన్నారు.

# మీ ప్రాణాలు మీచేతుల్లోనే నిర్లక్ష్యం చేయవద్దు

**సిఐసి హెచ్ ప్రభాకరరావు**




**ఆర్ సి ఇన్ చార్జీ యర్రగొండపాలెం పెన్ పవర్ జనవరి 17**

లక్షలుఖర్చుపెట్టి వాహనాలు కోనుగోలు చేస్తారు,వేలకు వేలు పెట్టి సెల్ ఫోన్లు కొని వాటికి అందమైన పౌచ్ లను పెట్టుకుంటారు కాని ,నిండు జివితానికి బద్రత కల్పించి ప్రాణాలు కాపాడే తలకు హెల్మెట్ దరించకపోవడం బాధకరమని సిఐ సిహెచ్ ప్రభాకరరావు అన్నారు.శుక్రవారం జాతీయ రహదారిపై జిల్లా ఎస్పి ఏఆర్ దామోదర్ ఆదేశాల మేరకు వాహానదారులకు అవగావన కల్పించి వాహనతనిఖీలను చేపట్టారు.ఈ సందర్భంగా ద్విచక్రవాహన దారులకు ఆయన ,యస్సై చౌడయ్యలు ప్రమాధాలపై అవగాహన కల్పించారు.వివిధ పనులపై వాహానాలపై ప్రయాణించే సమయంలో హెల్మెట్ తప్పని సరిగా ధరించాలని,ఇంటినుండి కుటుంబ సభ్యులకు భాయ్ భాయ్ చెప్పి బయలు దేరేవారు తిరుగుప్రయాణంలో చాలమంది ప్రమాధాలకు గురై కొంతమంది ప్రాణాలు వదిలేస్తుంటే ,మరికొంత మంది అంగవికలులుగా మారుతున్నారని అన్నారు.మీకు కుటుంభ సభ్యులపై బాధ్యత ఉంటే హెల్మెట్ తప్పని సరిగా దరించాలని అన్నారు.చలానాలు చెల్లించడం మీకు సులువుగా ఉంటుందని ప్రాణాల విలువ తెలుసుకోవాలని అన్నారు. అలాగే ఆటోలలో పరిమితిని మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని, కోతలకు వెళ్ళే సమయంలో ప్రమాధాలు జరిగి అనేక మంది ప్రాణాలు కోల్పోవడం గమనిస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో యస్సై పి ,చౌడయ్య ,సిబ్బంది పాల్గోన్నారు.

# నగదు చెల్లింపు విషయంలో వివాదం

**దాడి , ఒకరికి గాయాలు**

**దాడిచేసిన వ్యక్తి ఇల్లు దగ్ధం**

**గిద్దలూరు పెన్ పవర్ జనవరి 17**

గిద్దలూరు మండలం దేవనగరం గ్రామంలో గురువారం రూ.50 నగదు చెల్లింపు విషయంలో కోటేశ్వర్ రెడ్డి అనే వ్యక్తిపై గ్రామానికి చెందిన శ్రీకాంత్ పదునైన ఆయుధంతో దాడికి పాల్పడ్డాడు. కోటేశ్వర్ రెడ్డికి తీవ్ర గాయాలు కావడంతో గిద్దలూరులోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించి చికిత్స అందించారు. శ్రీకాంత్ తండ్రి నరసింహులు గ్రామంలో మద్యం బెల్టు షాపు నిర్వహిస్తున్నాడని బాధితులు ఆరోపించారు. 2 రోజుల క్రితం నరసింహులు నారాయణరెడ్డిపై దాడి చేయగా ప్రశ్నించినందుకు కోటేశ్వర్ రెడ్డి పై శ్రీకాంత్ దాడికి పాల్పడ్డాడు. ఇదిలా ఉండగా దాడికి పాల్పడిన వ్యక్తి కి చెందిన ఇంటిని దాడికి గురైన వారు దగ్ధం చేసినట్లు తెలుస్తోంది ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.



